నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES






కరీంనగర్, చొప్పదండి ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

# బీఆర్ఎస్‌దే విజయం

జమ్మికుంట: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఏవ్ పాడి కౌశిక్‌రెడ్డి






..మధ్యపేజీలో

## మనం ప్రజలతో ఉన్నాం.. ప్రజలు మనతో ఉన్నరు

- 30న ఆ బాటలోనే నడుస్తరు
- ఎవరూ డౌట్ పడాల్సిన అవసరం లేదు
- మసీదులు తవ్వడమే రాజకీయమా..?
- ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయద్దు
- స్వార్థపరులు మత చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నరు.. జాగ్రత్త
- తెలంగాణ వెనుకబాటుకు కారణం కాంగ్రెస్సే
- ఆ పార్టీకి ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకోవడమే
- ప్రజల కోసం పుట్టిందే బీఆర్ఎస్
- కండ్ల ముందు అభివృద్ధిని చూడండి.. మన అభ్యర్థులను గెలిపించండి
- అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్
- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ ప్రజా ఆశీర్వాద సభలు గ్రాండ్ సక్సెస్

'ఇప్పటికి సగం తెలంగాణలో నా పర్యటన పూర్తయింది. ఎక్కడికెళ్లినా అద్భుత స్పందన కనిపిస్తున్నది. ఎవరు ఏమన్నా.. ఎంత మొత్తుకున్నా.. కచ్చితంగా బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తది. అందులో మనకు ఏ డౌట్ అవసరం లేదు. మనం ప్రజలతో ఉన్నం.. ప్రజలు మనతో ఉన్నరు. 30 తారీఖున వాస్తవమేంటో చూపెడుతరు' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, తన ప్రసంగంతో ప్రజలను చైతన్యం చేశారు. బీఆర్ఎస్ గెలుపు పక్కా అని స్పష్టం చేసిన అధినేత, యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరిస్తూనే బీజేపీని తూర్పారబట్టారు. ఉమ్మడి జిల్లాకు ఒక్క మెడికల్ కళాశాల, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయవద్దని పిలుపునిచ్చారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందున్నదని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎన్నికల వేళ ఆగమైతే కష్టాలు కొనితెచ్చుకున్నట్టే అవుతుందని, ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులైన గంగుల కమలాకర్, సుంకె రవిశంకర్, పాడి కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

- కరీంనగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

---



వేములవాడ రూరల్ : అనుపురంలో మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

## నిర్వాసితులను మోసంచేసింది కాంగ్రెస్సే

- ముమ్మాటికీ ఆదుకుంటున్నది బీఆర్ఎస్సే • వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- అనుపురం, గుర్రంవానిపల్లిలో ఎన్నికల ప్రచారం .. 12లో

## కొండగట్టు అభివృద్ధి బాధ్యత నాదే

రూ.వెయ్యి కోట్లతో తీర్చిదిద్దుతాం

- గోపాల్‌రావుపేట, గర్షకుర్తి మండలాలను ఏర్పాటు చేస్తాం
- నాడు ఈ ప్రాంతంలో చుక్కనీరైనా వచ్చిందా..?
- వరద కాలువను తూములతో జీవనదిగా మార్చాం
- మళ్లీ ఆ కాంగ్రెస్ దరిద్రాన్ని తలకెత్తుకోవద్దు
- సంక్షేమం.. అభివృద్ధిని చూసి తీర్పును ఇవ్వండి
- సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి • చొప్పదండి నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ .. 11లో



మానకొండూర్ రూరల్: పచ్చునూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి

## గ్యారెంటీ లేనోళ్లు వస్తున్నరు జాగ్రత్త

- కాంగ్రెసోళ్ల మాటలు నమ్మద్దు • ఆ పార్టీ వస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరైతది • పార్టీ మారినోళ్లు రాజీనామా చేయాలి
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి .. 8లో